శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## రైతు మృతిపై పోలీసులు విచారణ



**సైదాపురం, డిసెంబర్ 18, ప్రభాతవార్త** మండల పరిధిలోని మొలకలగుండ్ల గ్రామంలో విద్యుత్ తీగలు తగిలి ఆదివారం మృతి చెందిన రైతు అడుసుమల్లి ఈశ్వరయ్యానాయుడు మృతిపై రాపూరు సీఐ మల్లిశెట్టి సుబ్రహ్మణ్యం, సైదాపురం ఎస్సై చల్లా వాసు సోమవారం సంఘటన జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం కుటుంబ సభ్యుల దగ్గర వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా సీఐ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మృతికి గల కారణాలపై విచారణ చేపట్టి పూర్తి నివేదిక అందిస్తామని తెలిపారు. వారి వెంట విద్యుత్ శాఖ ఏఈ శేషాద్రి ఉన్నారు.

## ఆర్యవైశ్య రాజకీయ దిగ్గజం గ్రంధి యానాదిశెట్టి అస్తమయం



**కావలి, డిసెంబరు 18 ప్రభాతవార్త** కావలి ఆర్యవైశ్య రాజకీయ దిగ్గజం గ్రంధి యానాదిశెట్టి (72) సోమవారం ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. కావలి మున్సిపల్ వైస్ చైర్మన్‌గా, మున్సిపల్ చైర్మన్‌గా, ఎయంసి చైర్మన్‌గా గ్రంధి ఆ పదవులకు వన్నెతెచ్చి రాజకీయ దురంధరుడుగా పేరు తెచ్చుకున్నారు.ప్రస్తుతం కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. నాలుగు దశాబ్దాల పైచిలుకు రాజకీయాలను శాసించిన వ్యక్తిగా గ్రంధి గణితికెక్కారు. కావలి మున్సిపాల్టీని ఏకచత్రాధిత్యంగా పాలించిన వ్యక్తిగా, అందరివాడుగా గ్రంధి పేరు తెచ్చుకున్నారు. కలికి తురాయి, కావలి కలికి యానాదిరెడ్డి రాజకీయ శిష్యుడుగా గ్రంధి రాజకీయ ఆరంగ్రేటం చేశారు. ఎమ్మెల్యేలు కలికి యానాదిరెడ్డి, మాగుంట పార్వతమ్మ, రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిల గెలుపుకు గ్రంధి అవిరళ కృషి చేశారు. ప్రత్యేక ప్రశంసలు కూడా అందుకున్నారు. ఆయన ఏ పార్టీలో వుంటే ఆ పార్టీ అభివృద్ధికి పాటుపడ్డారు. కావలి రాజకీయాలలో గ్రంధి రూటే సపరేటుగా పేరుతెచ్చుకున్నారు. ఆర్యవైశ్యులకు పెద్దదిక్కుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆయన పేరు మారుమోగింది. కావలిలో ఏ ఎన్నికలు జరిగినా ముఖ్యమంత్రి స్థాయి నుండి కింది స్థాయి నేతల వరకు గ్రంధి నామస్మరణ చేయాల్సిందే. కులమతాలకు అతీతంగా ఎవరు పిలిచినా పలికే రాజకీయ నాయకుడుగా ఎదిగిన ఏకైక వ్యక్తి గ్రంధి యానాదిశెట్టి. కావలి మున్సిపాల్టీ పరిధిలో ఏ వార్డులోనైనా ఆయనకు తెలియని వారు లేరంటే అతిశయోక్తి కాదు. డోర్ నెంబరుతో సహా చెప్పగలిగిన రాజకీయ ఘనాపాటి గ్రంధి యానాదిశెట్టి. ఎంతో మందిని రాజకీయ నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కింది. కావలి రాజకీయాలను తనవైపు తిప్పుకున్న రాజకీయ దురంధరుడు గ్రంధి యానాదిశెట్టి. అంతేకాకుండా ఎంతో మంది శిష్యులను తయారు చేశారు. కావలి రాజకీయాలలో ప్రత్యేక పంథాను చాటిచెప్పిన రాజకీయ దిగ్గజం గ్రంధి యానాదిశెట్టి. రాజకీయాలలో హంగులు, ఆర్బాటాలకు తావులేకుండా స్కూటర్‌పైనే నాలుగు దశాబ్దాల పాటు రాజకీయాలను నడిపిన రాజకీయ నిగర్వి గ్రంధి యానాదిశెట్టి. సేవకు మారుపేరుగా ఆయన నిలిచారు. అన్ని పార్టీలలో గ్రంధి అంటే తెలియని వారు లేరు. ఆయన హఠాన్మరణం కావలిలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రంధి మృతి చెందారన్న వార్త దావాలనంలా వ్యాపించడంతో అన్ని పార్టీల రాజకీయ ప్రముఖులు, నేతలు, కార్యకర్తలు, వైశ్యులు పెద్దఎత్తున గ్రంధి నివాసానికి తరలివెళ్లి నివాళులర్పిస్తున్నారు. కావలి పట్టణ శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ పునర్నిర్మాణానికి ఆయన ప్రధాన భూమిక పోషించి శాశ్విత గౌరవాధ్యక్షులుగా అందరి మన్ననల్ని పొందారు. వ్యాపారస్తులకు పెద్దదిక్కుగా నిలిచారు. ఇటీవల గ్రంధి సతీమణి ఐదు నెలల క్రితం మృతి చెందారు.

## యువగళం- నవశకంకు తరలిరండి

**నెల్లూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త- వైద్యం** యువగళం నవశకం కార్యక్రమానికి తరలిరావాలని నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ముగింపు సభ డిసెంబర్ 20న మధ్యాహ్నం 2గంటలకు విజయనగరం జిల్లా పోలపల్లి గ్రామంలో జరగనుందని అన్నారు. కార్యక్రమానికి వెళ్లేందుకు నెల్లూరు రైల్వే స్టేషన్ నుంచి ఉచితంగా ట్రైన్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కావున జిల్లా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ట్రైన్ 19వ తేదీ సాయంత్రం నెల్లూరు రైల్వే స్టేషన్ నుంచి సాయంత్రం 6.30గంటలకు బయల్దేరుతుందని తెలిపారు. ట్రైన్‌లో భోజనం వసతి సౌకర్యాలు కల్పించామని అన్నారు. ట్రైన్ నెంబరు-00712/00713 స్పెషల్ ట్రైన్ తేదీ సమయం 19న 6.30గంటలకు నెల్లూరు నుండి కావలి 7.15గంటలకు, ఒంగోలు 8.15, నెల్లూరు నుంచి విజయనగరం తిరుగు ప్రయాణం ట్రైన్ 21వ తేదీ వేకువజామున 4గంటలకు విజయనగరం నుంచి బయలుదేరుతుందని, కావలి 2.30గంటలకు చేరుతుందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## సమస్యలను పరిష్కరించడమే అదాలత్ లక్ష్యం



**నెల్లూరు, డిసెంబర్18, ప్రభాతవార్త-వైద్యం** విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించడమే విద్యుత్ అదాలత్ లక్ష్యమని సీజీఆర్ఎఫ్ చైర్‌పర్సన్, సభ్యులు వెల్లడించారు. సోమవారం విద్యుత్ భవన్‌లో వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక సీజీఆర్ఎఫ్ తిరుపతి వారి ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్‌పర్సన్, సభ్యులు, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ రూరల్స్ డివిజన్ వారు మాట్లాడుతూ ఈ అదాలత్‌లో 4 ఫిర్యాదులు మా దృష్టికి రావడం జరిగిందని, ఇందులో 3 ఫిర్యాదులు అప్పటికప్పుడే పరిష్కరించామని మిగిలిన 1 ఫిర్యాదును సంబంధిత అధికారుల ద్వారా వచ్చిన షెడ్యూల్ తేదీ ప్రకారం పరిష్కరించమని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. వినియోగదారులకు విద్యుత్ పంపిణీ వ్యవస్థలో ఎదురయ్యే సేవా లోపాలను సత్వరమే పరిష్కరించి త్వరితగతిన న్యాయం చేకూర్చుతామని వారు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలోని నెల్లూరు, చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం ఉమ్మడి జిల్లాలోని విద్యుత్ వినియోగదారులకు ప్రత్యేక వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను నిర్వహించడం జరుగుతుందన్నారు. నిర్దేశిత సేవలులో భాగంగా విద్యుత్ తీగల మరమ్మత్తులు, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మత్తులు, కాలిపోయిన వాటి స్థానంలో కొత్త వాటిని అమర్చుట, విద్యుత్ సరఫరా నిలిపివేతకు కాలపరిమితి, సబ్ స్టేషన్ నిర్మాణం, విద్యుత్ ఓల్టేజి హెచ్చు తగ్గులు, విద్యుత్ మీటర్ లోపాలకు సంబంధించిన విషయాలు, కేటగిరీ, ఇంతర మార్పిడి అంశాలు, వినియోగదారుల బిల్లులతో లోపాలను సరి చేయుట, తదితర విషయాలను ఇచ్చిన గడువులోగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీజీఆర్ఎఫ్ చైర్‌పర్సన్ వి.శ్రీనివాస, ఆంజనేయ మూర్తి, ఆర్థిక సభ్యులు కే.రామమోహన్‌రావు, స్వతంత్ర సభ్యులు జి.ఈశ్వరమ్మ, సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.విజయన్, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ రూరల్స్ డివిజన్ ఏ.జయకృష్ణారెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్స్ అశోక్, సురేంద్ర, భాను నాయక్, అసిస్టెంట్ ఇంజనీర్స్ ఎన్.లక్ష్మి, శివ శంకరయ్య, రాజ బాబు, రాంప్రసాద్, తిరుపతయ్య, శ్రీకాంత్, భాస్కర్, అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్స్ సుబ్బారావు, ఏడుకొండలు పాల్గొన్నారు.

## జిల్లా డాక్టర్ల విభాగంలో ఉదయగిరి వైద్యుడికి స్థానం



**ఉదయగిరి, డిసెంబర్18, ప్రభాతవార్త** ఉదయగిరి మండలానికి చెందిన షేక్.మస్తాన్‌కు జిల్లా డాక్టర్ల విభాగంతో సముచిత స్థానం ఇవ్వడం జరిగింది.వైసీపీ డాక్టర్ల విభాగంలో ఇతనికి దక్కిన అరుదైన గౌరవానికి ఉదయగిరి నియోజకవర్గానికి చెందిన పలువురు అభినందనలు తెలిపారు.ఉదయగిరి నియోజకవర్గానికి చెందిన పలువురిని డాక్టర్ల విభాగంలో వివిధ హోదాల్లో నియమించడం జరిగింది.జిల్లా డాక్టర్ విభాగాల్లో ఉదయగిరి చెందిన దంతవైద్యులు డాక్టర్ షేక్.మస్తాన్‌ను జనరల్ సెక్రటరీగా,షేక్.అహ్మద్ సెక్రటరీగా,వై.శ్రీనివాసులు జాయింట్ సెక్రటరీగా,జి.వెంకట రామయ్య,మధును నియమిస్తూ ప్రభుత్వ ఉత్వర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ షేక్.మస్తాన్ మాట్లాడుతూ తనను జనరల్ సెక్రటరీగా నియమించడానికి కృషిచేసిన జిల్లా కోఆప్షన్ గాజుల తాజుద్దీన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు,గాజుల షర్ఫుద్దీన్,షేక్.ఖాజా,షకిల్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో పంచాయితీ సెక్రటరీ మృతి

**పొదలకూరు డిసెంబర్ 18 ప్రభాతవార్త** గేదెను ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన పొదలకూరు పంచాయితీ పరిధిలోని చిట్టేపల్లి తిప్పి వద్ద సోమవారం రాత్రి జరిగింది. పొదలకూరు మండలం ఆర్‌వైపాళెం గ్రామానికి పంచాయితీ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ గేదెను ఢీకున్న ప్రమాదంలో అక్కడిక్కడే మృత్యువాత పడ్డారు. పొదలకూరుకి వచ్చి తిరిగి ఆర్‌వైపాళెంకు వెళుతుండగా మార్గ మద్యలో చిట్టేపల్లి తిప్ప వద్ద గేదెలు అడ్డురావడంతో తప్పించే క్రమంలో ప్రమాదవశాత్తు గేదెను డీకొని రోడ్డుపై పడిపోయాడు.తలకు బలమైన గాయామై అక్కడిక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నూతన ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డుల పంపిణీ



**నెల్లూరు అర్బన్, డిసెంబర్18, ప్రభాతవార్త** పేదవారికి ఆరోగ్య భద్రత కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి,ఆరోగ్యశ్రీ ఉచిత సేవలను 5లక్షల నుండి 25లక్షలకు పెంచడంతోపాటు నూతన ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులు పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ,సహకార,మార్కెటిగ్,ఫుడ్ ప్రొసెసింగ్‌శాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు.ఈ వీడియోకాన్ఫరెన్స్‌కు నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుండి రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి కాకణి గోవర్ధన్‌రెడ్డి,జడ్పి చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ,నగర మేయర్ స్రవంతి,శాసనమండలి సభ్యులు బల్లి కళ్యాణ్‌చక్రవర్తి,పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి,జిల్లా కలెక్టర్ హరినారాయణన్,జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి, జిల్లా వైద్య,ఆరోగ్యశాఖాధికారి పెంచలయ్య,జిల్లా ఆరోగ్య కోఆర్డినేటర్ డా.చంద్రశేఖర్ రావు,డిసిహెచ్ఎస్ రమేష్‌నాథ్, డిఆర్డిఎపిడి సాంబశివారెడ్డి,ఆరోగ్యశ్రీ లబ్ధిదారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ కార్డుదారులకు స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి మరింత భరోసా ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ సేవలను విస్తృతంగా చేయడం జరిగిందని,అందులో భాగంగా ఇప్పటివరకు కుటుంబానికి 5లక్షలుగా ఉన్న ఆరోగ్యశ్రీ ఉచిత వైద్య సేవలను 25లక్షలకు పెంచడం,అలాగే నూతన ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులు పంపిణీ కార్యక్రమానికి ఈ రోజు రాష్ట్ర సీఎం జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు వెయ్యి రూపాయలు దాటిన ప్రతి వైద్యాన్ని ఆరోగ్యశ్రీ పరిధిలో చేర్చడం జరిగిందన్నారు.సంవత్సరానికి 5లక్షల వరకు ఆదాయం ఉన్న ప్రతి కుటుంబానికి ఈ పథకాన్ని వర్తింప చేయడం జరుగుతుందన్నారు.

జిల్లాకు సంబంధించి 7,57,754మంది ఆరోగ్య శ్రీ కార్డులు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు.వీటితోపాటు 108,104 వైద్య సేవలను ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు.జిల్లాలో 769సచివాలయాల పరిధిలో రేపటి నుండి స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీతో పాటు ఉచిత ఆరోగ్య శ్రీ సేవలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ప్రారంభించడం జరుగుతుందన్నారు.గతంలో 748నెట్ వర్క్ ఆసుపత్రులు ఎంటే,నేడు 2309 నెట్‌వర్క్ ఆసుపత్రుల ద్వారా ఆరోగ్య శ్రీ సేవలు ప్రజలకు అందుతున్నట్లు మంత్రి తెలిపారు.ఇతర రాష్ట్రాల్లో 72నెట్‌వర్క్ ఆసుపత్రులలో వైద్యసేవలు కలిగి ఉంటే,నేడు 716నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ అందుతున్నాయని తెలిపారు.జగనన్న సురక్ష కార్యక్రమం అమలు,ఫ్యామిలి డాక్టర్ కన్సెఫ్ట్ ద్వారా ఇంటి వద్దకే వైద్య సేవలు వంటి అనేక సేవలు ద్వారా పేదలకు ఆరోగ్య భరోసా కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

**ఆరోగ్య అవగాహన...**

**కొత్త కార్డుల పంపిణీకి అంతా సిద్ధం......**

జిల్లాలో 40చోట్ల ఈ నెల 19నుండి డాక్టర్ వైయస్ఆర్ ఆరోగ్యక్ష కొత్త కార్డుల పంపిణీ,అవగాహన కార్యక్రమాల నిర్వహణకు అంతా సిద్ధం చేశామని కలెక్టర్ హరినారాయణన్ సీఎంకు వివరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో స్మార్ట్‌కార్డుల పంపిణీ,ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించేలా ఆరోగ్యశ్రీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసేలా ఇప్పటికే డాక్టర్లు సిహెచ్‌సి లకు,ఏఎన్ఎంలకు,ఆశావర్కర్లకు శిక్షణ పూర్తి చేశామన్నారు. జిల్లాలో 7,57,754మందికి ఆరోగ్య కార్డుదారులు ఉన్నారని,జిల్లా జనాభాలో 90శాతం ప్రజలు ఆరోగ్యశ్రీ ఉచిత సేవల పరిధిలోకి వస్తారని వివరించారు.జిల్లాలోని అన్ని సచివాలయాల పరిధిలో 663 జగనన్న ఆరోగ్య సురక్ష శిభిరాలను నిర్వహించి మొత్తం 7,54,498కుటుంబాలను సర్వే చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు.కంటివెలుగు కార్యక్రమం కింద 60,703మందికి పరీక్షలు నిర్వహించి 4,922మందిని రెఫర్ చేయడం జరిగిందని కలెక్టర్,ముఖ్యమంత్రికి వివరించారు.జనవరి1 నుండి ప్రారంభించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.

# అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించండి



**నెల్లూరు అర్బన్,డిసెంబర్18,ప్రభాతవార్త** సోమవారం ఉదయం కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్,డిఆర్‌ఓ లవన్నతో కలిసి జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నఉండి వచ్చిన ప్రజల నుంచి వినతిపత్రాలను కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చే అర్జీలను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న స్పందన కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు నాణ్యమైన పరిష్కారాలు అందించాలని,ఫిర్యాదులు పునరావృత్తం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజల నుండి విజ్ఞప్తులు విచ్చినప్పుడు సకాలంలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సూచించారు.సమస్యలకు అధిక ప్రధాన్యత ఇచ్చి వ్యక్తిగతంగా తనిఖీ చేసి సంతృప్తికర పరిష్కార మార్గం చూపించాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిసిఇఓ చిరంజీవి,డిపివో సుస్మిత,హౌసింగ్,మెప్మా ఐసిడిఎస్ పిడిలు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మూడో రోజుకు చేరిన సోమిరెడ్డి సత్యాగ్రహ దీక్ష



**పొదలకూరు డిసెంబర్ 18 ప్రభాతవార్త** 21 రోజులుగా రోజుకు 2 వేల టన్నులు వెలికి తీసి సుమారు వందకోట్లు అక్రమార్జన చేసిన వైసిపి గుండాల దోపిడికి వ్యతిరేఖంగా మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దీక్ష సోమవారం మూడోరోజుకు చేరుకుంది. సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరు మండలంలోని వరదాపురం సమీపంలో ఉన్న రుస్తుం,భారత్ మైకా మైన్లోని 71 ఎకారాలలో క్వార్జ్ అక్రమ తవ్వకాలపై మాజీ మంత్రి సోమిరెడ్డి చేస్తున్న సత్యాగ్రహ దీక్ష మూడో రోజుకు చేరిన నేపద్యంలో జిల్లా వ్యాప్తం చర్చీన్యాంశం అయింది. సత్యాగ్రహానికి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి మద్దతు తెలిపారు. జనసేన మీడియా ప్రతినిధి అజయవర్మ,టిడిపి రాష్ట్ర అధికారప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి, సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి దామా అంకయ్యతోపాలు పలువురు జిల్లానేతలు దీక్షకు మద్దతు తెలిపారు. తెల్లబంగారం దోపిడి బందిపోట్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో తెలిపాలని సోమిరెడ్డి మండిపడ్డారు.శాంతియుతంగా సాగుతున్న సత్యాగ్రహ దీక్ష శిబిరం వద్దకు ప్రణాళిక ప్రకారం ప్యాకేజి ఇచ్చి హి జ్రాలను దీక్షా శిబిరం వద్దకు మైనింగ్ మాఫియా పంపిందని ఆరోపించారు. వెంకటాచలం సిఐ అందమరావుల,పొదలకూరు సిఐ రాంబాబు, తమ సిబ్బంది,బెటాలియన్‌టీంతో దీక్ష వద్దకు చేరుకున్నారు. పోలీసులకు టీడిపి నాయకులకు మద్య వాగ్వివాదం చోటు చేసుకుంది. సోమిరెడ్డి దీక్ష వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## పొరుగుసేవ సిబ్బంది విధులు చేయకనే జీతాలు ఇస్తున్నారని ఫిర్యాదు

**నెల్లూరు కార్పొరేషన్,డిసెంబర్18,ప్రభాతవార్త** భారత కమ్యునిస్టు పార్టీ(సి.పి.ఐ) ఆమ్ ఆద్మీ పార్టీల ఆధ్వర్యంలో పొరుగు సేవ సిబ్బంది విధులు నిర్వహించకపోయినా జీతాలు ఇస్తున్నారని సోమవారం గ్రీవెన్స్‌లో కమిషనర్ వికాస్ మర్మత్‌ను కలిసి రెండు పార్టీల వారు ఫిర్యాదు చేశారు.ఈసందర్భంగా సి.పి.ఐ జిల్లా సమితి సభ్యులు వాటంబేటి నాగేంద్రబాబు మాట్లాడుతూ నెల్లూరు నగర మున్సిపల్ కార్పొరేషన్ నందు వివిధ విభాగాలలో సుమారు 70మంది సిబ్బంది పనిచేయకుండానే నెలనెలా జీతాలు తీసుకుంటూ ప్రభుత్వ ధనాన్ని వృధా చేస్తున్న వారిపై విచారణ జరిపించాలని,గతంలో కూడా ఇదే విధంగా ఉంటే అప్పటి కమిషనర్ వాచరణకు ఆదేశించారని వివరించారు.వ్యక్తిగత పనులు చేసుకుంటూ కార్పొరేషన్‌లో జీతాలు తీసుకుంటున్న పొరుగు సేవ ఉద్యోగులను కమిషనర్ గుర్తించి వారిమీద శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఇదే విషయంపై త్వరలో వివిధ రూపాల్లో ఉద్యమం చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆప్‌రూరల్ నియోజకవర్గ అధ్యక్షులు సంజయ్‌కుమార్, సిపిఐ నాయకులు పి.లీలామోహన్, ముక్తియార్,అక్బర్,రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



# కావలిలో కదంతొక్కిన అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు



**కావలి, డిసెంబరు 18 ప్రభాతవార్త** న్యాయమైన కోర్కెల్ని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు కావలి పట్టణంలో కదంతొక్కుతూ నిరసన నినాదాల భారీ ప్రదర్శన నిర్వహించారు. సోమవారం ఆర్డీవో కార్యాలయ ఆవరణలో సాయంత్రం 4 గంటల వరకు బైఠాయించి ధర్నా చేపట్టారు. కార్యాలయ ఆవరణలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు బాక్సులలో తెచ్చుకున్న భోజనాలను అక్కడే చేశారు. 7వ రోజుకు చేరిన అంగన్‌వాడీ సమ్మెను ఉధృతం చేశారు. దాదాపు వెయ్యి మందికి పైగా అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్.కె.రెహనాబేగం, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.పెంచల నరసయ్య, పసుపులేటి పెంచలయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు టి.మాల్యాద్రి, తుమ్మల వెంకయ్య, సిఐటియు నాయకులు నరహరి, వై.కృష్ణమోహన్, డి.కృష్ణయ్య, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు కె.రఘురావమ్మ, వజ్రమ్మ, సుభాషిణి, విజయలత, రాధిక, సుకన్య, సౌజన్య, తులసిలు పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్ల సమస్యల్ని ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో నిరవధిక సమ్మె చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఇచ్చిన వాగ్దానాలను నేటికి అమలు చేయలేదన్నారు. నిర్బంధాన్ని ఉపయోగిస్తున్నారన్నారు. ఇలాంటి నిర్బంధాలకు భయపడేది లేదని హెచ్చరికలు చేశారు.సమస్యలు పరిష్కరించకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరికలు చేశారు. రానున్న ఎన్నికలలో ఈ ప్రభుత్వానికి గట్టి బుద్ధిచెబుతామన్నారు.

## బోగోలులో ఈ నెల 20 నుండి వీక్షిత్ భారత్ సంకల్ప యాత్ర



**బిట్రగుంట, డిసెంబరు 18 ప్రభాతవార్త** బోగోలు మండలంలో ఈ నెల 20 నుండి 28వ తేది వరకు జరగనున్న వీక్షిత్ భారత్ సంకల్ప యాత్ర విజయవంతం చేయాలని ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం మండల స్థాయి అధికారులు, బ్యాంక్ మేనేజర్లు, ఎల్‌పిజి గ్యాస్ డీలర్లు, పంచాయతీ కార్యదర్శులతో ఈ సంకల్ప యాత్రపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో వివిధ గ్రామాలలో షెడ్యూల్ ప్రకారం వీక్షిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రచార రథం వచ్చేటప్పుడు పంచాయతీ కార్యదర్శులు అవసరమైన ఏర్పాట్లు చేసి కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు అవగాహన కలిగించేలా చూడాలన్నారు. ఆ ప్రచార రథం వచ్చినప్పుడు ఆ శాఖకు సంబంధించి ప్రగతి నివేదికలతో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు.

## పొదలకూరు సిఐ రాంబాబును సన్మానించిన ఎంఆర్‌పిఎస్ నేతలు



**పొదలకూరు డిసెంబర్ 18 ప్రభాతవార్త** పొదలకూరు సిఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాంబాబును ఎంఆర్‌పిఎస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అద్యక్షులు పల్లాల శ్రీనివాసులుమాదిగ, రాష్ట్ర మహిళా అద్యక్షురాలు పల్లాల సునీత సంయుక్త బృందం పొదలకూరు సర్కిల్ ఇనస్పెక్టర్ కార్యాలయానికి వెళ్లి సిఐ రాంబాబును కలిసి శాలువాలు కప్పి పూలమాలలతో సత్క రించారు. ఈకార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు జిల్లా అద్యక్షులు కాకులూరి శ్రీనివాసులు, సోషల్ మీడియా రాష్ట్ర అద్యక్షులు సగిలిగురవయ్య, సర్వేపల్లి నియోజకవర్గం అద్యక్షులు కాకులూరి సీనయ్య, పొదలకూరు మండలాద్యక్షులు తాళ్లపాక ఏడుకొండలు తదితరులున్నారు.

## ఇళ్ళకు, ఇళ్ళ స్థలాలకు చుక్కల భూముల నుండి విముక్తి చేయాలి



**కావలి రూరల్, డిసెంబరు 18 ప్రభాతవార్త** కావలి తహశీల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలో వున్న కచ్చేరిమిట్ట సర్వే నెంబరు 1991బిలో వున్న ఇళ్లకు, ఇళ్ల స్థలాలకు చుక్కల భూముల నుండి విముక్తి కల్పించాలని ఆ ప్రాంత ప్రజలు కోరారు. సోమవారం కావలి తహశీల్దార్ కె.మాధవరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. కావలి కచ్చేరిమిట్టలో 60 సంవత్సరాలుగా నివసిస్తున్నామని ఇంత వరకు తమ ఇళ్లు, ఇళ్ల స్థలాలు చుక్కల భూముల కింద కొనసాగుతున్నాయని తెలిపారు. అందు వల్ల తమ ఇళ్లకు, ఇళ్ల స్థలాలకు భద్రత, ఆర్థిక ప్రయోజనాలు లేకుండాపోయాయని వెంటనే చుక్కల భూముల నుండి విముక్తి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కచ్చేరిమిట్ట చుక్కల భూముల బాధితులు పాల్గొన్నారు.

## అబ్దుల్ అజీజ్‌తో జానీ మాస్టర్ భేటీ




**నెల్లూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త-వైద్యం** ప్రముఖ సినీ డ్యాన్స్ మాస్టర్ జానీ సోమవారం నెల్లూరు నగరంలో నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు పలు కీలక రాజకీయ అంశాలపై చర్చించారు. ఆయనతో పాటు జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు రైతులు తెలుసుకోవాలి



**కోవూరు, డిసెంబరు 18 ప్రభాతవార్త :** వ్యవసాయ శాఖలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలపై రైతులకు అవగాహన కల్పించేందుకే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి అన్నారు. కోవూరు మండలం వేగూరు, లేగుంటపాడు గ్రామాల్లో సోమవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీఎం కిసాన్ ద్వారా ఏడాదికి 6 వేలు చొప్పున రైతుల ఖాతాలో జమ కావడం జరుగుతుందన్నారు. అదేవిధంగా భూసార పరీక్షలకు సంబంధించి హెల్త్ కార్డులు కూడా అందజేయడం జరిగిందన్నారు. ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నిరంజన్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో ప్రభుత్వం అనేక వినూత్న పథకాలకు శ్రీకారం చుట్టిందన్నారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా 5 లక్షల వరకు ప్రజలు ఎక్కడైనా ఆరోగ్య సేవలను పొందే అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా ఆస్పత్రిలో కాన్పు చేసుకున్న మహిళలకు జననీ సురక్ష యోజన పథకం కింద ప్రోత్సాహక పారితోషకం, పౌష్టికాహారం కూడా అందజేయడం జరుగుతుందన్నారు. ఎంపీడీవో శ్రీహరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. మండల బీజేపీ అధ్యక్షుడు రఘురామయ్య మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు.ఎన్నో ప్రజలకు అవసరమైన పథకాలను ప్రవేశపెట్టి వారి హృదయాల్లో ప్రధానమంత్రి నిలిచిపోయారన్నారు. ఉజ్వల గ్యాస్ కనెక్షన్ ద్వారా అర్హత కలిగిన వారందరికీ ఉచితంగా గ్యాస్ కనెక్షన్ అందిస్తున్నారన్నారు. అదేవిధంగా పీఎం ముద్ర యోజన పథకం ద్వారా 38 శాతం మహిళలకు రుణాలు అందిస్తున్నారన్నారు. ఇటువంటి మంచి పథకాలు ప్రవేశపెట్టేలా ప్రధానమంత్రి ప్రత్యేక చొరవ తీసుకున్నారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రహీమ్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జగదీష్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేత రామిరెడ్డి , తదితరులు ఉన్నారు.

## సదరంకు వచ్చే వారు తప్పనిసరిగా పత్రాలతో రావాలి



**కోవూరు, డిసెంబరు 18 ప్రభాతవార్త :** కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే సదరం పరీక్షలకు వచ్చే రోగులు తప్పనిసరిగా వారి ఆరోగ్యానికి సంబంధించిన పత్రాలు తీసుకుని రావాలని డాక్టర్ రవిబాబు తెలిపారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేందం లో సోమవారం జరిగిన సదరం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ సదరం ఆరోగ్య సేవలకు వచ్చే రోగులు మీ సేవలో నమోదు చేసుకు న్న తర్వాత వారి సెల్‌ఫోన్‌లకు వచ్చే మెసేజ్‌ను తప్పనిసరిగా ఒక కాపీ జెరాక్స్ తీసుకురావాలన్నారు. ఇవే కాకుండా రోగికి సంబంధించిన ఆధార్‌కార్డు, వారి యొక్క రోగానికి సంబంధించిన ధృవీకరణ పత్రాలు, ఎక్స్‌రేలు తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. లేనిపక్షంలో వారికి వైద్య సేవలు చేయడం జరగదన్నారు. సోమవారం నిర్వహించిన క్యాంపులో 17 మంది నమోదు చేసుకోగా.. అందరూ హాజరయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ కిషోర్, తదితరులు ఉన్నారు.

## ఓటుహక్కుపై అవగాహన నిర్వహించిన తహశీల్దార్

**ఉదయగిరి, డిసెంబర్18, ప్రభాతవార్త** ఉదయగిరి మండలం గండిపాలెం గ్రామంలో ఉదయగిరి తహశీల్దార్ సానా శ్రీనివాసులు రెడ్డి గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ ఓటర్లకు సంబంధించి మార్పులు, చేర్పులతో పాటు చనిపోయిన వారి ఓట్లు తీసివేయించుకోవాలని సూచించామని తెలిపారు. ఒక వ్యక్తికి ఒక్కచోట మాత్రమే ఓటు ఉండాలని రెండుచోట్ల ఓటుకలిగి ఉండటం నేరమని అలాంటి వారిని అధికారుల దృష్టికి తీసుకుని వచ్చిన సరైన సూచనలతో పరిష్కార మార్గాని ఎంచుకోవాలని తెలిపారు. డిసెంబర్ 27వ తేదీలోగా 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటుహక్కుకు ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఎస్‌కె ఫజియా, విఆర్‌వో బిల్లుపాటి వెంకటేశ్వర్లు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మదరసా నిర్మాణానికి రాధన్న వితరణ



**కోవూరు, డిసెంబరు 18 ప్రభాతవార్త :** కోవూరు మండలం నేతాజీనగర్‌లో నిర్మాణంలో ఉన్న మసీదు, మదరసా కొరకు కోవూరు ఏఎంసీ చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి సోమవారం తన సొంత నిధులు నుంచి 25 వేల రూపాయలను మత పెద్దలు ఇమ్రాన్ సూఫీ, జుబేర్‌బాషాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మసీదు, మదరసా శంకుస్థాపన కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే సమక్షంలో వీటి నిర్మాణానికి 25 వేలు ఇస్తానని హామీ ఇవ్వడం జరిగిందని, ప్రస్తుతం ఆ నిధులను వారికి అందజేయడం జరిగిందన్నారు. శేఖర్‌స్వామి మాట్లాడుతూ ఇప్పటికే ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేయడంలో ముందంజలో ఉన్నారన్నారు. పాటూరు రోడ్డులో ఉన్న స్మశానాన్ని ప్రతి ఒక్కరూ ఆకర్షించే విధంగా తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషించారన్నారు. అదేవిధంగా స్థానిక శాఖా గ్రంథాలయ నిర్మాణానికి ప్రత్యేకంగా చొరవ తీసుకుని ట్రస్టు ద్వారా 5 లక్షల రూపాయలను గ్రంథాలయ అభివృద్ధికి వ్యయం చేశారన్నారు. వీటితో పాటు కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు తమ తల్లి పచ్చిపాల రామనాథమ్మ పేరు పెట్టేందుకు గానూ 10 లక్షల రూపాయలను అందజేయడం జరిగిందన్నారు. ఇవే కాక ట్రస్టు ద్వారా కోవూరులో ఎంరైనా అనాథ మృతిచెందితే వారి అంత్యక్రియలకు నిధులు కూడా అందజేస్తున్న గొప్ప మనస్సు అన్నారు. ఆంజనేయులు, శ్రీనివాసులురెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఆరోగ్యశ్రీ వైద్య పరిమితి రూ. 25 లక్షలకు పెంపు



**కోవూరు, డిసెంబరు 18 ప్రభాతవార్త :** కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ సేవలకు సంబంధించి ముఖ్యమంత్రి చేపట్టిన వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 25 లక్షలకు పెంచడం ప్రజల్లో హర్షాతిరేఖాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. ఇప్పటికే నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు రూపురేఖలు మార్చిన ముఖ్యమంత్రి ప్రస్తుతం వైద్య ఆరోగ్య శాఖలో కూడా అనేక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. గతంలో ప్రభుత్వ ఆస్పత్రిలో ఆశించిన మేర వైద్య పరీక్షలు కానీ ల్యాబ్ పరీక్షలు కానీ ఉండేవి కాదన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా దృష్టి పెట్టి సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పెద్ద ఎత్తున మార్పుకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో లేని విధంగా ప్రభుత్వ ఆస్పత్రిలోని ల్యాబ్‌లలో రక్త పరీక్షలు చేసేందుకు లక్షలాది రూపాయలు విలువైన పరికరాలు ఏర్పాటు చేయడమే కాకుండా అన్ని రకాల వైద్య సేవలు అందించేలా వైద్యులను కూడా నియమించడం జరిగిందన్నారు. ఇటువంటి ప్రభుత్వాన్ని ప్రజలు తప్పక రానున్న ఎన్నికల్లో ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పడుగుపాడు సొసైటీ చైర్మన్ మలికార్జున్‌రెడ్డి , మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, మండల పార్టీ కన్వీనర్ సుబ్బారెడ్డి, ఎంపీడీవో శ్రీహరి, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులురెడ్డి, వేణుగోపాల్, మండల కోఆప్షన్ సభ్యులు జుబేర్ బాషా, మండల యువజన విభాగం అధ్యక్షుడు ఎం. చిరంజీవి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు అంజన్‌రావు, సచివాలయ కన్వీనర్ ప్రసాద్, శివకుమార్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ప్రతి మహిళ గ్రూపు సభ్యురాలుగా ఉండాలి




**కోవూరు, డిసెంబరు 18 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న మహిళలు తప్పనిసరిగా పొదుపు గ్రూపుల్లో సభ్యులుగా ఉండాలని వీటిపై సంబంధిత గ్రామాల్లోని వీవోఏలు తగు చొరవ తీసుకోవాలని వెలుగు ఏపీఎం వెంకటస్వామి అన్నారు. స్థానిక సంఘమిత్ర కార్యాలయంలో గ్రామాల్లోని వీవోఏలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పొదుపు గ్రూపు రికారునడ నిర్వహణ క్రమం తప్పకుండా నిర్వహించడమే కాకుండా పొదుపు సమావేశాలను సంబంధిత తేదీల్లో నిర్వహించేలా అధ్యక్షులకు అవగాహన కల్పించాలన్నారు. అర్హత ఉన్న ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఉన్నతి రుణాలు అందిచేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. డబ్బులు అవసరమైన పొదుపు మహిళలకు వారి పొదుపు ఖాతాలో ఉన్న పొదుపు నగదును ఇప్పించేలా దృష్టి పెట్టాలన్నారు. అన్ని రకాల రుణాల రికవరీ నూరుశాతం ఉండేలా దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర అధ్యక్షురాలు సుగుణమ్మ, సీసీలు వసంత, రాంబాబు, సౌరీ, తదితరులు ఉన్నారు.

## క్రిస్మస్ వేడుకలకు కాకర్ల ఆర్ధిక సహాయం

**సీతారామపురం డిసెంబర్ 18 ప్రభాతవార్త** సీతారామపురం మండలంలోని మారంరెడ్డిపల్లి గ్రామంలోని హరిజనవాడ నందు క్రిస్మస్ వేడుకలలో భాగంగా ఆటలపోటీల నిర వ్వహణకొరకు స్ధానిక తెలుగుదేశం పార్టీ నాయకులు సహాయం కోరగా వెంటనే స్పందించిన కాకర్ల చారిటబుల్‌ట్రస్టు అధినేత ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీనాయకులు కాకర్ల సురేష్ స్పందించి కాకర్ల ట్రస్టు సభ్యుల ద్వారా వారికి ఆర్ధిక సహాయం అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కలివెల బాలస్వామి, కలివెలబాబు, కాకర్ల ట్రస్టు కో ఆర్డినేటర్ సుమన్, ట్రస్టు సభ్యులు తిరపతయ్య, గ్రామస్తులు, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## మంచి సీనియర్ రాజకీయ నాయకుడిని కోల్పోయాం



**కావలి, డిసెంబరు 18 ప్రభాతవార్త** కావలి రాజకీయాలలో మంచి సీనియర్ రాజకీయ నాయకుడిని కోల్పోయామని పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, పారిశ్రామికవేత్త పసుపులేటి సుధాకర్ తెలిపారు. సోమవారం కావలిలోని గ్రంధి నివాసానికి వెళ్లి పూలమాల వుంచి నివాళులర్పించారు. ఆయన మరణం ఎంతో బాధాకరమన్నారు. ఆయన చేసిన సేవలను ప్రతి ఒక్కరు స్మరించుకుంటూనే వుంటారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని కోరుకుంటున్నానని తెలిపారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## గ్రంధి మృతికి నివాళులర్పించిన జనసేన నేత అళహరి



**కావలి, డిసెంబరు 18 ప్రభాతవార్త** కావలి మాజీ ము న్సిపల్ చైర్మన్, మాజీ ఎయంసి చైర్మన్ గ్రంధియా నాదిశెట్టి పార్ధీవదేహంపై జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ పూల మాల వుంచి నివాళుల ర్పించారు. సోమవారం ఆ యన జనసేన నేతలతో గ్రంధి నివాసానికి వెళ్లారు. కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. గ్రంధి మృతికి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన మరణం కావలి రాజకీయాలకు తీరని లోటు అన్నారు. ఆయన ఆత్మకుశాంతి చేకూరాలని భగవంతుడిని కోరారు.

## పేదల సంక్షేమం- దేశ సంక్షేమమే మా ధ్యేయం



**పొదలకూరు డిసెంబర్ 18 ప్రభాతవార్త** పొదలకూరు మండలం అర్వెపాలెం, మొగల్లూరు గ్రామ పంచాయితీలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నగేష్‌కుమారి, ఎంపిటిసి విజయలక్ష్మి వికసితభారత్ సంకల్ప యాత్ర జిల్లా కన్వీనర్, బిజెపి ఓబిసి మోర్చ జోనల్ ఇంచార్జి ముక్కు రాధాకృష్ణగౌడ్, భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వర మ్మ, బిజెపి మహిళా మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు విజయశ్రీ, బిజెపి పొదలకూరు మండలాద్యక్షలు అయోధ్య రామయ్య, కిసాన్ మండల అద్యక్షులు జడ వెంకటేశ్వర్లు, నాయకులు పెంచలయ్య, వివిధ బ్యాంకు మేనేజర్లు, బిజెపి నాయకులు పైడి ముక్కల పవన్‌కుమార్ తదిరుతులు పాల్గోన్నారు. ఈ సందర్బంగా నాయ కులు మాట్లాడుతు ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలు చిట్టచివర లబ్దిదారునికి చేరే వరకు అధికారులు, పార్టీనాయకులు, కార్యకర్తలు నిత్యం పనిచేయాలని తద్వారా వికసిత్ భారత్ ఆకాంక్ష నెరవేరుతుందని అన్నారు. గ్రామ ప్రజలందరు సంక్షేమపథకాలు పొందాలన్నారు. దేశవ్యాప్తంగా 13 వేల కోట్ల రూపాయాలతో ప్రధానమంత్రి విశ్వకర్మ సం కల్పయోజన కార్యక్రమం చేపట్టారని తద్వారా 18 రకాల చేతివృత్తుల వారికి లోన్లు ఇస్తారని దీనికోసం 15 రోజులు పాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఐటిడిఎ ,వెలుగు, వ్యవసా యశాఖ, పౌర సరఫరాల శాఖాధికారులు, సచివాలయ సిబ్బంది, పెద్దఎత్తున గ్రామ ప్రజలు, వాలింటర్లు, పాల్గోన్నారు.

## సంగం మండలం భూములు కావలి కాలువ ఆయకట్టులో చేర్చాలి



**సంగం డిసెంబర్ 18 ప్రభాతవార్త** సంగం మండలంలో కావలి కాలువ పక్కనే వున్న సంగం, తలుపూరుపాడు, అమరపునాయుడు కండ్రిక, దాసరిపాలెం, తరుణవాయి, తదితర గ్రామాలలో ప్రభుత్వం ఇప్పించిన పొలాలు సాగు చేసుకుంటున్నట్లు రైతులు తెలిపారు. కావలి కాలువకు నీరు విడుదల చేసిన సమయంలో అధికారులు రైతులను ఇబ్బందులు పెడుతున్నారని రైతులు వాపోయారు. మా పొలాలగుండా వెళుతున్న పాపిరెడ్డి కాలువ కింద మాకు హక్కు కల్పించాలని రైతులు తహసిల్దారు నాగరాజును కోరారు. అనేక సంవత్సరాల నుండి ఈ పోరాటం చేస్తున్నట్లు వారు తెలిపారు. ఇకనైనా పాలకులు, అధికారులు స్పందించి కావలి కాలువకింద సంగం మండలంలోని పలు గ్రామాలు చేర్చాలని రైతులు తహసిల్దారుకి వినతి పత్రం అందజేశారు.

## 7వ రోజు కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె



**ఆత్మకూరు ,డిసెంబర్18, ప్రభాతవార్త :** ఆత్మకూరు ప్రాజెక్ట్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మె సోమవారంతో 7వ రోజుకు చేరుకుంది. ఈసం దర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు తమ న్యాయమైన కోర్కెలను తీర్చాలంటూ డిమాండ్ చేశారు. తమకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యువిటీ అమలు చేయాలని , రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్‌ను 5లక్షలకు పెంచాలని తదితర 11 డిమాండ్‌లతో సమ్మె నిర్వహి సు_న్నారు. ఈసందర్భంగా వారు ఆత్మకూరు ప్రాజెక్ట్ కార్యాలయం నుండి ఆర్‌డిఒ కార్యాలయం వరకు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి హజరత్తయ్య, అధ్యక్షుడు ఎ.నాగయ్య, రాష్ట్ర కౌలురైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జి.లక్ష్మీపతి, సిఐటియు జిల్లా నాయకులు జి.శివప్రసాద్, ఆత్మకూరు మండల కౌలురైతు సంఘం నాయకులు లక్కు ప్రసాద్‌రెడ్డి, యుటిఎఫ్ నాయకులు హరికృష్ణ, అనంతసాగరం సిఐటియు మండల కార్యదర్శి అన్వర్‌బాషా, సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్‌రాజ్, ఆత్మకూరు కాంగ్రెస్ నాయకులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావ్, మాజీ కౌన్సిలర్ ఖాదర్‌బాషా, ఆత్మకూరు మాజీ మున్సిపల్ చైర్మెన్ సందాని లు మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు 7రోజులుగా సమ్మె చేస్తున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పం దించకుండా మొండి వైఖరి అవలంభిస్తున్నారన్నారు. వారు తమ అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని గర్భవ తులకు, బాలింతలకు, చిన్నారులకు, తల్లులకు విద్య, వైద్యం తదితరాలు గా సేవలందిస్తు మాతా, శిశు మరణాలను తగ్గిస్తున్నా ముఖ్యమంత్రికి మాత్రం కనికరం కలగడం లేదన్నారు. పెరుగుతున్న ధరల దృష్ట్యా తమకు కనీస వేతనం కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వం మొండి వైఖరి అవలంభి స్తుం దన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించకుంటే సమ్మెను కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం ఆర్‌డిఒ కె.మ ధులతకు అంగన్‌వాడీ కార్యకర్తలు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆత్మకూరు ప్రాజెక్ట్ కార్యదరి ్శ పి.రాధ, ప్రాజెక్ట్ కమిటీ సభ్యురాలు కె.రమణమ్మ, సెక్టార్ లీడర్స్ ఆర్.సుప్రజ, ఎస్.విజయమ్మ, మస్తానమ్మ, జి.పద్మావతి, జి.శ్రీదేవి, కె.విజయలక్ష్మి, విజయ్మ, పుష్పకళ, రూతమ్మ, విజయభారతి, వేణుమాధవి, వెంకటరమణమ్మ, భాగ్యలక్ష్మి, అనంతసాగరం ప్రాజెక్ట్ కార్యదర్శి జి.నాగమణి, ఎం.లక్ష్మి, సెక్టార్ లీడర్స్ సి.హెచ్.సునీత, నిర్మల, సుబ్బమ్మ ,మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు నాగేంద్ర, డివైఎఫ్ఐ నాయకులు నాగేంద్ర, ఆత్మకూరు, ఏఎస్‌పేట, సంగం, చేజర్ల, అనంతసాగరం, మర్రిపాడు, ఉదయగిరి మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలే వైసీపీని గెలిపిస్తాయి



**నెల్లూరు సిటీ, డిసెంబర్ 18, ప్రభాతవార్త** ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమాలే రానున్న ఎన్నికల్లో తిరిగి వైసీపీని అధికారంలోకి తీసుకువస్తాయని కార్పొరేటర్ శ్రీనివాసు లురెడ్డి (ఒరిస్సా)ధీమా వ్యక్తం చేశారు. నెల్లూరు పార్లమెంటు సభ్యులు, రూరల్ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఆదే శాల మేరకు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి సూచనలతో రూరల్ నియోజకవర్గంలోని 23వ డివిజన్ బాబు జగజ్జీవన్‌రామ్ నగర్ స్థానిక కార్పొరేటర్ దుద్దుగుంట శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన స్థానిక డివిజన్ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను నవరత్నాల ద్వారా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు లబ్ధి చేకూర్చారని గుర్తు చేశారు. సంక్షేమ పథకాల వివరాలతో కూడిన ఫలకాన్ని, అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. 2024 ఎన్నికల్లో పెద్దలు ఆదాల ప్రభాకర్‌రెడ్డిని నెల్లూరు రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులుగా, పార్ల మెంట్ సభ్యులుగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీఓ గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్ర మంలో మండల జేసీఎస్ కన్వీనర్ మోయిళ్ళ సురేష్‌రెడ్డి, యనమల మల్లిఖార్జునరెడ్డి, పాముూరు మస్తా న్‌రెడ్డి, పాముూరు సుధాకర్‌రెడ్డి, మల్లిఖార్జునరెడ్డి, వెంకయ్య, ప్రసాద్, సతీష్, ప్రసాద్, పెంచలయ్య, రసూ ల్, శేఖర్, సుశీలమ్మ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

## కష్టాల్లో ఉన్న పేదలకు సహాయం చేయండి



**నెల్లూరు టౌన్, డిసెంబర్ 18, ప్రభాతవార్త** కష్టాల్లో ఉండే పేద వర్గాలకు సహాయం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రా వాలని సహాయం చేసేందులో ఉ న్న సంతృప్తి ఎంతో ఉంటుందని విశ్రాంతి కార్మిక శాఖ ఉప కమీ షనర్ డాక్టర్ రాజు పాలెం రఘు పేర్కొన్నారు. పినాకినియూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్టు చైర్మన్, సమాజ సేవకులు డాక్టర్ పేర్నపాటి శ్రీరామరాజు జన్మదినం సందర్భంగా సోమవారం నెల్లూరులోని రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో రోడ్డు పక్కన నిద్రించే పలువురు అభాగ్యులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రఘు మాట్లాడుతూ మనసున్న మహారాజు డాక్టర్ పేర్నపాటి శ్రీరామరాజు ఎంతో మంది కళాకారులకు ఇతోధికంగా ఆర్థిక, హార్దిక సహాయం చేస్తున్నారు. ఇటువంటి కళా పోషకులు ఉండటం వల్లే ఇంకా కళలు బ్రతికే ఉన్నాయని, ఇటువంటి వ్యక్తులు సమాజానికి అవసరమని తెలిపారు. మోటివేటర్ టి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చలికాలంలో కనీసం ఒంటిమీద కప్పుకోవడానికి కూడా గుడ్డలు లేని పేదవారికి సహాయం చేయడం ఎంతో తృప్తిగా ఉందని, భవిష్యత్తులో శ్రీరామరాజు మరెన్నో సేవలు సమాజానికి చేయాలని కోరుకుంటున్నానని వివరించారు. ఈ కార్యక్రమంలో వర్చుషారియల్ ఎస్టేట్ జనరల్ మేనేజర్ సయ్యద్ ఫిరోజ్ హుస్సేన్, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కే.మురళీ మోహన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పల సేవలో తరిస్తున్న ఎస్ఎస్ గార్డన్ రెస్టారెంట్ నిర్వాహకులు



**బుచ్చి డిసెంబర్ 21 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని ఎస్ఎస్ గార్డన్ రెస్టారెంట్ అధినేత శ్రీనివాసులరెడ్డి అయ్యప్పల సేవలో తరిస్తున్నారు. నిత్యం ఉదయం రెస్టారెంట్ ముందు క్రమం తప్పకుండా అయ్యప్ప స్వాములకు టిఫిన్ పెట్టి వారిని సేవిస్తున్నాడు. అయ్యప్ప మకరజ్యోతి వారకు ఇలాగే ఉదయం అయ్యప్పలకు టిఫిన్ పెట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే అయ్యప్పస్వామి భజన ఏర్పాటు చేసి అయ్యప్పలందరికి భిక్షపెట్టి తన భక్తిని చాటుకుంటున్నారు. పలువురు శ్రీనివాసులురెడ్డిని అభినందిస్తు న్నారు. అయ్యప్పస్వాములకు సేవ చేయడం సాక్షాత్తు అయ్యప్పకు సేవచేయడమేనని శ్రీనివాసులరెడ్డి అంటున్నారు.

## ఉన్నతమైన రాజకీయ నాయకుడిని కోల్పోయాం



**కావలి, డిసెంబరు 18 ప్రభాతవార్త** కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ ఎయంసి చైర్మన్, వైశ్య నేత గ్రంధి యానాదిశెట్టి లాంటి ఉన్నతమైన రాజకీయ నాయకుడిని కోల్పోయామని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. సోమవారం టిడిపి నేతలతో మాలేపాటి గ్రంధి నివాసానికి వెళ్లారు. గ్రంధి పార్థీవ దేహంపై పూలమాల వుంచి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడారు. ఇప్పుడు వున్న రాజకీయ నాయకులందరికి గ్రంధి ఆదర్శమన్నారు. తెలుగుదేశం పార్టీలో కొంతకాలం వున్నా ఆయనను ఎప్పటికి మరవలేమని తెలి పా రు. ఆయన మనందరికి దూరంకావడం బాధాకరమన్నారు, కావలి ప్రజలు ఉన్నతమైన నాయకుడ్ని కోల్పో యారన్నారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పాల్గొని నివాళులర్పించారు.

## కావలి ప్రాంతానికి సేవకుడిని, మంచి నాయకుడిని కోల్పోయాం



**కావలి, డిసెంబరు 18 ప్రభాతవార్త** ఈ దినం చాలా దుర్దినం, నా ఒక్కడికే కాదు కావలి ప్రాంతానికి మంచి సేవకుడిని, మంచి నాయకుడు గ్రంధిని కోల్పోయామని మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. సోమవారం గ్రంధి నివాసానికి మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి, ఆయన సతీమణి శివప్రియలు వెళ్లి నివాళులర్పించారు. గ్రంధి దేహంపై పూలమాల వుంచి దిగ్ర్భాంతిని వ్యక్తం చేశారు. కావలి పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ ఎయంసి చైర్మన్, ప్రముఖ ఆర్య వైశ్యుడు గ్రంధి మరణం జీర్ణించుకోలేకపోతున్నామని తెలిపారు. సమయం, సందర్భం ఆలోచించకుండా ఏ సమయంలో వచ్చినా వారికి అందుబాటులో వుండాలని ఆలోచించే వ్యక్తి గ్రంధి అన్నారు. నాకు మంచి మిత్రుడు, శ్రేయోభిలాషి అన్నారు. తన గురువు యానాదిరెడ్డి తర్వాత అంతపెద్ద స్థాయికి ఎదిగిన వ్యక్తి సేవ చేసే నాయకుడు గ్రంధి అన్నారు. ఇటీవల కాలంలో ఆయన సతీమణి మృతి చెందడం జరిగిందన్నారు. ఆయన మరణం తీరనదినన్నారు.

## నిత్యం ప్రజల్లో ఉండాలి



**నెల్లూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త-వైద్యం** నగర నియోజకవర్గంలో ఉన్న ప్రతి టీడీపీ నాయకుడు, కార్యకర్త అను నిత్యం ప్రజల్లో ఉంటూ గతంలో టీడీపీ అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, మరలా టీడీపీ అధికారంలోకి వస్తే ప్రవేశపెట్టనున్న సంక్షేమ పథకాలను తెలియజేయాలని తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి పొంగూరు నారాయణ, షేక్ అబ్దుల్లా పేర్కొన్నారు. నారాయణ మెడికల్ కాలేజీలోని క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి నారాయణ 49,50,51,52,53,54 డివిజన్ స్థాయి ముఖ్య నేతలతో సోమవారం సమావేశం నిర్వహించారు. నెల్లూరు పార్లమెంటు జిల్లా టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌లతో కలిసి ఆయన బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమ పురోగతిపై చర్చించారు. పలు కీలక అంశాలతో టీడీపీ శ్రేణులకు నారాయణ దిశానిర్ధేశం చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా.. సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త నిత్యం ప్రజల్లో ఉంటూ టీడీపీ పథకాల గురించి చర్చిస్తుండాలన్నారు. క్షేత్రస్థాయిలో టీడీపీ శ్రేణులు తిరుగుతూ టీడీపీ ప్రభుత్వం గతంలో చేపట్టిన పథకాల లబ్దిపై ఆరా తీయాలని సూచించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి విజన్ ఉన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యం మేరకు టీడీపీ శ్రేణులు నిత్యం ప్రజల్లో ఉండాలన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం గురించి చర్చించి, ఓటర్ల వెరిఫికేషన్‌లో భాగంగా దొంగ ఓట్లను వెలికితీయాలని సూచించారు. 2024లో విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త శ్రమించాలని తెలియజేశారు. అనంతరం నెల్లూరు పార్లమెంటు జిల్లా టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ టీడీపీ శ్రేణులకు ఎల్లవేళలా పార్టీ అండగా ఉంటుందన్నాఉ. ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తమను సంప్రదించాలన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలుపించుకుని చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా పొంగూరు నారాయణను మంత్రిగా చేసుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అజీజ్ ఘంటాపథంగా చెప్పారు. నగర మహిళా అధ్యక్షురాలు కపిర రేవతి, నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, టీడీపీ డివిజన్ స్థాయి నేతలు ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోవూరు ఆస్పత్రికి మహర్దశ



**కోవూరు, డిసెంబరు 18 ప్రభాతవార్త :** కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి ఇన్ని సంవత్సరాలుగా సరైన రోడ్డు లేక అవస్థలు పడుతున్న రోగులకు ఎట్టకేలకు ప్రభుత్వం 40 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు, వివిధ మరమ్మతులకు నిధులు మంజూరు చేయడంతో పనులు వేగవంతం అయ్యాయి. గత సంవత్సరాలుగా ఈ ఆస్పత్రిలోని రోగులు వర్షాకాలంలో అనేక అవస్థలు పడుతూ ఆస్పత్రికి వచ్చే పరిస్థితి ఉండేది. గతంలో పోలిస్తే ప్రస్తుతం ఆస్పత్రికి వచ్చే రోగుల సంఖ్య ఘననీయంగా పెరిగింది. ఈ సామాజిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల వైద్యసేవలతో పాటు కాన్పులు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, ల్యాబ్‌లో సేవలు కూడా సకాలంలో చేయడంతో నానాటికీ ఆ ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల సంఖ్య పెరుగుతుంది. ఈ నేపథ్యంలో అవస్థలు పడుతున్న రహదారికి ప్రభుత్వం సిమెంట్ రోడ్డు మంజూరు చేయడం పట్ల ఇటు రోగుల్లోనూ, అటు ప్రజల్లోనూ వైద్య ఆరోగ్య సిబ్బందిలోనూ హర్షాతిరేఖాలు వ్యక్తమవుతున్నాయి.

## అరుదైన అవార్డును దక్కించుకున్న ఉదయగిరి సివిల్‌కోర్టు ఏపిపి



**ఉదయగిరి, డిసెంబర్ 18, ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని జూనియర్ సివిల్ కోర్టులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎన్. సుకన్యకు అరుదైన అవార్డు లభించింది. ప్రభాతవార్తతో ప్రత్యేకంగా మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసినందుకు గాను విజయవాడలో జరిగిన జోన్-3 4 సదస్సులో డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఆధ్వర్యంలో సుదర్శన్‌రెడ్డి చేతులమీదుగా అవార్డును అందజేశారని తెలిపారు. తనకు వచ్చిన ఈ అవార్డుతో తన బాధ్యతలు మరింత పెరిగాయని, చట్టానికి లోబడి చట్టపరిధిలో న్యాయం చేయడానికి మరింతగా కృషి చేస్తానని తెలిపారు. ఈ అవార్డు లభించడంపై తోటి కోర్టు సిబ్బంది ఆమెకు అభినందనలు తెలిపారు.

## మంచి రాజకీయ నాయకుడిని కోల్పోవడం బాధాకరం



**కావలి, డిసెంబరు 18 ప్రభాతవార్త** సేవకు మారుపేరుగా నిలిచిన మాజీ ఎయంసి చైర్మన్, మాజీ మున్సిపల్ చైర్మన్ గ్రంధి యానాదిశెట్టిని కోల్పోవడం బాధాకరమని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గ్రంధి మరణ వార్తతెలుసుకున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి వైసిపి నేతలతో సోమవారం గ్రంధి నివాసానికి వెళ్లారు. గ్రంధి పార్థీవదేహంపై పూలమాల వుంచి నివాళులర్పించారు. గ్రంధి మృతికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. గ్రంధి సేవల్ని కొనియాడారు.

## యానాదిశెట్టికి అబ్దుల్‌అజీజ్ నివాళి



**కావలి, డిసెంబరు 18 ప్రభాతవార్త** కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్, ఎయంసి చైర్మన్ గ్రంధి యానాదిశెట్టి భౌతికకాయంపై టిడిపి నెల్లూరు పార్లమెంటు అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ పూలమాల వుంచి నివాళుల ర్పించారు. సోమవారం కావలిలో గ్రంధి నివాసానికి టిడిపి నేతలతో అజీజ్ వెళ్లి సందర్శించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. గ్రంధి సేవలను కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని భగవంతుడిని కోరారు.

## వైభవంగా శ్రీకామాక్షిదేవి ఆలయభూమిపూజ, శంఖుస్థాపన మహోత్సవం



**అనంతసాగరం, డిసెంబర్18, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిలలో శ్రీకామాక్షి సమేత సోమేశ్వరాలయంలో సోమవారం శ్రీకామాక్షి గుడి నిర్మాణ భూమిపూజ శంఖుస్థాపన మహోత్సవం బ్రహ్మశ్రీ కనుముల్ల సత్యనారాయణశర్మ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా హోమాలు , ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉభకర్తలుగా వంశపారంపర్యదర్మకర్తలు ఉప్పల విజయకుమార్ దంపతులు , ప్రముఖ కాంట్రాక్టర్ ఊరిబిండి ప్రభాకర్‌రెడ్డి దంపతులు, కుమారుడు చేతన్‌సాయి ఉభయకర్తలుగా వ్యవహరించారు. అమ్మవారి గర్భాలయ స్థానంలో నవరత్నాలు, పంచలోహాలు, నవధాన్యాలు వేసి భక్తులు అమ్మవారికి నమస్కరించారు. అనంతరం ఊరిబిండి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కావలి కాలువకు నీరు విడుదల




**సంగం డిసెంబర్ 18 ప్రభాతవార్త** సంగం మండలంలో చెన్నవరపాడు, కొరిమెర్ల, తలుపూరుపాడు, మక్రిపాడు, తరుణవాయి గ్రామాల రైతులకు గత కొద్ది రోజులుగా కావలి కాలువ నందు సా గునీటి సమస్య ఉండగా, ఆసమ స్యను సంగం మండలం వైసిపి నాయ కులు కంఠాబత్తిన రఘునాదరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లగా ఆయన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లినట్లు తెలిపారు. సమస్య తెలుసుకున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అధికారులతో మాట్లాడి కావలి కాలువకు నీటిని విడుదల చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఇఇ, డిఇ సంగం బంగ్లా నందు రైతుల సలహాలు, సూచనలు తీసుకొని సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయా రైతులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## 16వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



**కావలి రూరల్, డిసెంబరు 18 ప్రభాతవార్త** కావలి 16వ వార్డు ఇందిరమ్మ కాలనీలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి వార్డు వైసిపి నాయకులు దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి లబ్దిదారులకు అందజేసిన సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. ఏమైనా సమస్యలు వుంటే తెలియజేయాలని కోరారు. అక్కడ నివాసం వుంటున్న ప్రజలు ఈ కాలనీకి సరైన వసతులు రోడ్లు, డ్రైన్లు లేక మురికి నీరు ఎక్కడపడితే అక్కడ నిలిచివుండటంతో దోమలు ఎక్కువుగా వున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే రోడ్లు, డ్రైన్ల వసతి కల్పించాలని కోరారు. అంతేకాకుండా విద్యుత్ స్తంభాలు, వీధి లైట్లు లేకపోవడంతో పాముల బెడదతో భయభ్రాంతులకు గురవుతున్నామని తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఈ కాలనీలో అన్ని పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరలా సియంగా చేసుకోవాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్, 16వ వార్డు ఇన్‌చార్జ్ పేరం వెంకటేశ్వర్లు, జిల్లా వైసిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు పందిటి కామరాజు, వైసిపి నాయకులు పొనుగోటి అనూరాధ, నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి, నాగేశ్వరమ్మ, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ సాయి నర్సింగ్ కళాశాల వద్ద బిజెవైయం ధర్నా



**కావలి రూరల్, డిసెంబరు 18 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని శ్రీ సాయి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల వద్ద సోమవారం భారతీయ జనతా పార్టీ యువమోర్చ ధర్నా నిర్వహించింది. వేధిస్తున్న కళాశాల యాజమాన్యం తీరు మార్చుకోవాలని నినాదాలు చేశారు. విద్యార్థినులను పరీక్షకు అనుమతించకపోతే తమ ఆందోళన ఉధృతం చేస్తామని బిజెవైయం జిల్లా అధ్యక్షులు అశోక్‌నాయుడు ఆధ్వర్యంలో నిరసన చేపట్టి హెచ్చరించారు. ప్రిన్సిపాల్, బిజెవైయం నాయకుల మధ్య వాగ్యుద్ధం జరిగింది. ప్రిన్సిపాల్ నుంచి సరైన సమాధానం రాకపోవడంతో బిజెవైయం నాయకులు ఆగ్రహించి ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. కళాశాల యజమాన్యానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెవైయం నెల్లూరు జిల్లా అధ్యక్షులు గుత్తా అశోక్‌నాయుడు. ప్రధాన కార్యదర్శులు యం. నరేష్, తాళ్ళూరు నవీన్‌కుమార్, ఉపాధ్యక్షులు సాయికృష్ణ, బిజెవైయం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాధవరావు, కేతిరెడ్డి విష్ణుతేజరెడ్డి, మహిళా మోర్చ కావలి పట్టణ అధ్యక్షులు కామినేని ఉదయలక్ష్మి, కావలి పట్టణ కార్యదర్శి మంద కిరణ్‌కుమార్, కూరాకుల సవీంద్ర, కిసాన్ మోర్చ పట్టణ అధ్యక్షులు తూమాటి తిరుపతిస్వామి, ఎస్సీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు మంద శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.




## అక్రమ మైనింగ్‌తో వందల కోట్ల దోపిడి

### అక్రమ మైనింగ్ పూర్తిగా వైసీపీ నాయకుల కనుసన్నలలోనే జరుగుతుంది

### అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకోండి

### చర్యలు తీసుకోకుంటే డీడీ వ్యాఖ్యలపై హైకోర్టును ఆశ్రయిస్తాం..

### అబ్దుల్ అజీజ్...కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి



**నెల్లూరు అర్బన్, డిసెంబర్18, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ మైనింగ్‌కు నిరసనగా జిల్లా టిడిపి నేతలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ సర్వేపల్లిలో జరుగుతున్న అక్రమమైనింగ్‌ను నిరసిస్తూ మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చేస్తున్న నిరసన దీక్ష తెలిసి కూడా అధికారులు నిమ్మకు నారెత్తనట్లు ఉన్నారిన ధ్వజమెత్తారు. జేసీ సమక్షంలో మైనింగ్ డీడీ సర్వేలపల్లిలో జరుగుతుండేదిన అక్రమ మైనిగ్ నని స్పష్టం చేసినట్లు మీడియాకి తెలిపారు. అక్రమ మైనింగ్‌తో వందలకోట్ల దోపిడి జరుగుతుందని, మైనింగ్ స్థలంలో బారీ పేలుడు పదార్థాలు, 40కి పైగా జేసీబీలు ఉన్నాయన్నారు. పూర్తిగా వైసీపీ నాయకుల కనుసన్నలలో అక్రమ మైనింగ్ జరుగుతుందని, అధికారులు, పోలీసులు పట్టుకోవాల్సి న వాటిని మేము పట్టుకుని చూపించినా అధికారులలో చలనం లేకపోవడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. డీడీ మైనింగ్ వారు రేపటిలోగా చర్యలు తీసుకుంటామని తెలిపారని చరర్యలు తీసుకోకపోతే పోరాటం ఆగదని తెలిపారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ సహజ సంపదలను వైసీపీ నేతలు స్మగ్లింగ్ చేస్తూ వందల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారని విమర్శించారు. సర్వేపల్లి నియోజకవర్గంలో క్వారీ ఓనర్‌ను సైతం బెదిరించి అక్రమ మైనింగ్ చేస్తుంటే అధికారులలో చలనం లేదని అన్నారు. సోమిరెడ్డి నిరసనకు మద్దతుగా అబ్దుల్ అజీజ్ నేతృత్వంలో జాయింట్ కలెక్టర్‌ను కలిశామని, జాయింట్ కలెక్టర్ సమక్షంలో అబ్దుల్ అజీజ్ ప్రశ్నలకు సమాధానంగా అది అక్రమ మైనింగేనని మైనఇండి డిడి తెలిపారని అన్నారు. మైనింగ్ డిడి చర్యలు తీసుకుంటామని తెలిపారు. చర్యలు తీసుకుంటే హారిస్తామని, లేకుంటే డిడి అక్రమ మైనింగే ననిచెప్పి వీడియోలతో హైకోర్టును ఆశ్రయిస్తామని జిల్లా స్థాయిలో పోరాటాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి, టిడిపి పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు రాజా నాయుడు, జెన్ని రమణయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్ళపాక అనురాధ, చెముకుల కృష్ణచైతన్య, భూలక్ష్మీ, అమ్రుల్లా, దర్శి హరికృష్ణ, సుబ్రహ్మణ్యం, వెంకటశేషు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీఓ కార్యాలయం ఎదుట అంగన్ వాడీల ధర్నా



**నెల్లూరు, డిసెంబరు18 ప్రభాతవార్త-విద్య** తమ న్యాయమైన డిమాండ్స్‌ను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ సోమవారం అంగన్‌వాడీలు నెల్లూరు రెవెన్యూ డివిజన్ అధికారి (ఆర్డీఓ) కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ఐటిటియూ జిల్లా కటిమి వారి పూర్తి మద్దతును ప్రకటించింది. ఈ సందర్భంగా సిఐటియూ నాయకులు అజయ్‌కుమార్, నాగేశ్వరరావు లుమాట్లాడుతు అంగన్ వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఎన్నికల ముందు జగన్‌మోహన్‌రెడ్డి తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చేవరకు ఈ సమ్మె ఆగదని స్పష్టంచేశారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు చెయ్యాలని, తెలంగాణా కంటే అధిక జీతం ఇవ్వాలన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీని అమలు చెయ్యాలని, అంగన్‌వాడీ కేంద్రాలను ప్రదాన కేంద్రాలుగా మార్చాలని, మినీ అంగన్‌వాడీ కేంద్రాలలోని వర్కర్స్‌కు పదోన్నతులు కల్పించాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను రూ.5లక్షలకు పెంచాలన్నారు. పదోన్నతుల వయస్సు 50 సంవత్సరాలకు పెంచాలని, ఉద్యోగంలో ఉండి చనిపోయిన వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం, ప్రమాధబీమా సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే 2017నుండి రావాల్సిన టిఏ బకాయిలను చెల్లించాలని, అంగన్‌వాడీలు నిర్వహించే సమావేశాలకు ప్రయాణ కర్చులు అందజేయ్యాలని డిమాండ్‌చేశారు. లబ్ధి దారులకు నాణ్యమైన సరుకులు అందించాలని, ఎఫ్ ఆర్‌ఎస్‌ను రద్దుచేసి ఐసిడిఎస్ బడ్జెట్ పెంచాలన్నారు. ప్రీస్కూల్స్‌ను బలోపేతం చెయ్యాలని, సెలవుల్లో వేతనంతో కూడిన మెడికల్ లీవ్‌ను అమలు చెయ్యాలన్నారు. ఈ మేరకు వినతి పత్రాన్ని ఆర్డీఓ మలోలాకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం. మెహనరావు, వెంకటేశ్వర్లు, సుజాతమ్మ, షేక్. రెహనాబేగం, శేషమ్మ, కామాక్షి, సంపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ, జనసేనల కూటమిని గెలిపించండి

**నెల్లూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త- వైద్యం** ప్రజల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీల కోటమిని గెలిపించాలని తెలుగుదేశం పార్టీ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కోరారు. సోమవారం కార్పొరేషన్ పరిధిలోని 38వ డివిజన్ నుంచి ఒంటరిగా ఒక్కడే లక్ష మందితో మాటా మంతి కార్యక్రమాన్ని కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రారంభించారు. ప్రతి ఒక్కరిని పేరుపేరునా పలకరిస్తూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేయమని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అభ్యర్థించారు. ఒక్కో ఛాన్స్ పేరుతో ప్రజలను జగన్‌మోమన్‌రెడ్డి అష్టకష్టాలు పెడుతున్నాడని అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి నిత్యవసర ధరలు భారీగా పెరిగిపోయి, పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన వెల్లడించారు.